## కథ

# జీవితం ఒక కళ

''ఈ ప్రపంచంలో నాకున్నన్ని సమస్యలు మరెవరికీ లేవనుకుంటా. ఈ జీవితం అంటేనే విసుగు పుడుతోంది.''

''ఇప్పుడు నీ వయసెంత?''

''ఎందుకు?''

''చెప్పు''

''ముప్ఫయ్ రెండు''

''నీకున్న సమస్యలేమిటి?''

''ఒకటా, రెండా? ఎన్నని చెప్పను?''

''ఒక్కొక్కటిగా చెప్పు''

"ఎంత ప్రయత్నించినా మంచి ఉద్యోగం దొరకటం లేదు. చాలీచాలని జీతం"

"ఎంత?"

"ఆరు వేలు"

"ఆరొందలు వచ్చేవాడి సంగతేమిటి?"

"వాడు గుడిసెల్లో బతికేవాడై వుంటాడు"

"అయినా కడుపునిండా తిని కంటి నిండా నిద్రపోతున్నాడు. నీ మరో సమస్య ఏమిటి?"

"చెప్పానుగా... ఒకటి, రెండు కాదని. ఖర్చులెక్కువ, ఆదాయం తక్కువ. సంసారం ఖర్చులతోపాటు అమ్మ మందులు, పిల్లల బడి ఫీజులు, తొలి చూలు కాన్పునకు పుట్టింటికొచ్చిన చెల్లాయి హాస్పిటల్ ఖర్చులు. వీటితో నెలాఖరు వచ్చేసరికి కటకటగా వుంటోంది"

"అప్పులు కానందుకు ఆనందించు"

"ఉన్న చికాకులు చాలవన్నట్లు మరొటి వచ్చిపడింది మొన్న. మా పెద్దాడు రోడ్డుమీద సైకిల్ నేర్చుకుంటూ బాలన్స్ తప్పి పడిపోయి మోకాలి చిప్పలు పగలగొట్టుకున్నాడు. వాడికి ట్రీట్‌మెంట్ ఇప్పుడు అదో అదనపు ఖర్చు"

"వెనక నుండి ఏ లారీనో వచ్చి వాడిమీది నుండి వెళ్లిపోనందుకు సంతోషించు" ఆ మాటలకు చటుక్కున తలతిప్పి మిత్రుడు సాగర్ వంక కోపంగా చూసాడు చైతన్య.

"ఇందాకటి నుంచి చూస్తున్నాను, ఏమిటి నీ ఉద్దేశం? నీ మాటలకు అర్థం ఏమిటి?"

"ఏమీలేదు వెరీ సింపుల్. ఖాళీగా వున్న సగం గ్లాసును చూసి బాధపడకుండా నిండుగా వున్న సగం గ్లాసును చూసి తృప్తి పడమంటున్నాను" చిరునవ్వుతో అన్నాడు సాగర్.

"నీకేం కబుర్లు బాగానే చెబుతావు. కాలుమీద కాలేసుకుని బ్రతికేవాడివి కదా. కార్లు, బంగళాలు, ఖరీదైన ఫర్నిచరూ..."

"నువ్వనుకున్నట్లు ఇవేవీ నాకు తృప్తినివ్వవు. ఎందుకంటే అవి నేను కష్టపడి సంపాదించినవి కాదు. మా నాన్నగారు ఇచ్చిపోయినవి. నాకు సంతృప్తిని, ఆనందాన్ని కలిగించే విషయం మరొకటుంది"

"ఏమిటది?"

"నా పెయింటింగ్స్. నా భావప్రపంచంలో నుంచి పుట్టి, నా వేళ్ళ కొనల నుంచి అందంగా రూపుదిద్దుకునే నా రంగు రంగుల చిత్రాలు. అవి నా స్వయం సృష్టి. అందుకే అవి వేస్తున్నంతసేపూ నేను ఈ బాహ్యలోకాన్ని మర్చిపోయి, అనిర్వచనీయమైన ఆనందాన్ని పొందుతాను..."

మిత్రుడి వంక అయోమయంగా చూసాడు చైతన్య.

"నీకేం కడుపు నిండినవాడివి కదా. అందుకే అలా మాట్లాడుతున్నావు. చాలీచాలని ఇరుకు బతుకు అంటే ఏమిటో చెవిలో జోరీగలా, చెప్పులో రాయిలా, కాలిలో ముల్లులా దిన దినం ఆ బ్రతుకు మనిషిని ఎంత చిరాకు పరుస్తుందో అనుభవించే నాలాంటివాడికి కానీ, నీకు అర్థం కాదు. ఒడ్డున కూర్చుని వుంటే, 'ఐదు వేలల్లో బతకొచ్చు. ఐదొందల్లో బతకొచ్చు' అని నేనూ జీవనసూక్తులు వల్లించేవాడిని" అన్నాడు చైతన్య నిష్ఠూరంగా.

సాగర్ మళ్లీ నర్మగర్భంగా నవ్వాడు.

"చైతన్య అని పేరు పెట్టుకున్న నువ్వు ఇలా స్తబ్దుడిగా ఒకచోటే నిలబడి ఆలోచించకూడదు. జీవితాన్ని చైతన్యవంతం చేసుకో. ప్రపంచం అంటే నాలుగు గోడల మధ్య వున్న నీ యిల్లు మాత్రమే కాదని, 'జీవించటం' అంటే దర్జాగా బ్రతకటమే కాదని గ్రహించు. ప్రవహించే తత్వాన్ని నీ పేరులో మాత్రమేకాక ఈ జీవిత ప్రయాణంలో కూడా ఉపయోగించు. అప్పుడు నీకు జన్మ సార్థకత లభించి, బ్రతుకు అర్థం బోధపడుతుంది."

చైతన్యకు చిర్రెత్తుకొచ్చింది సాగర్ మాటలు వింటుంటే.

"మహాప్రభూ, నీ హితబోధకు, నీ మెట్ట వేదాంతానికి ఓ నమస్కారం. అసలు నిజం చెప్పాలంటే నీ మాటలు ఒక్కటీ నాకు అర్థమై చావలేదు. కళాకారుడ్ని కదిలించకూడదని ఇందుకే అన్నారు కాబోలు. డబ్బులున్న స్నేహితుడివి కదా, నా ఆర్థిక ఇబ్బందులు విని ఓ వెయ్యో, రెండు వేలో చేబదులు ఇస్తావని ఆశపడి ఇంతసేపూ కష్టాలు మొరపెట్టుకుంటే చివరకు నువ్వు చేసేది ఇదా! ఇక లాభం లేదు కానీ డైరెక్టుగానే అడుగుతాను. ఓ వెయ్యి రూపాయలుంటే సర్దరాదూ" అన్నాడు చైతన్య స్నేహితుని ముఖంలోకి ఆశగా చూస్తూ.

"ఒక్క పైసా కూడా ఇవ్వను"

"ఎందుకు?"

"నువ్వు అప్పులపాలు కావటం నాకిష్టం లేదు"

"పోనీ వుట్టిగానే ఇయ్యి"

"అలా అస్సలు ఇవ్వను. నువ్వు ఎవరి ముందూ చేయి చాచటం నాకిష్టం లేదు"

"నువ్వు నా మిత్రుడివన్న సంగతి మర్చిపోతున్నావ్. పరాయివాడ్ని అడగటం లేదు నేను"

"ఆ విషయం తెలుసు నాకు. అందుకే ఇవ్వనంటున్నాను. 'అప్పు' అలవాటుగా, 'అడగటం' ఆత్మదౌర్బల్యంగా మారే ప్రమాదముంది. అందుకే చెబుతున్నాను. నీకు నువ్వుగా బ్రతకటం నేర్చుకో. జీవితాన్ని భూతద్దంలో చూసి 'బూచి'గా భయపడి పారిపోకుండా, అత్యంత సమీపం నుండి స్పర్శించి చూసి అనుభవించు. అప్పుడు దాంతో నీకు అనుబంధం ఏర్పడి మధురానుభూతి కలుగుతుంది" అన్నాడు సాగర్ తన్మయంగా.

కూర్చున్న చోటునుండి చటుక్కున లేచి నిల్చున్నాడు చైతన్య.

"నీ సలహాకు చాలా థాంక్స్. వస్తాను"

వెనుతిరిగి పోతున్న మిత్రుడ్ని భుజం పట్టుకుని ఆపాడు సాగర్.

"చైతన్యా! లైఫ్ ఈజ్ ఏన్ ఆర్ట్. ఎంజాయ్ చెయ్యాలిరా"

"సాగర్! లైఫ్ ఈజ్ ఎ లైఫ్. నీ భాషలో ఎంజాయ్‌మెంట్‌కు అర్థం ఏమిటోగానీ, నా భాషలో ఎంజాయ్‌మెంట్ అంటే డబ్బు. డబ్బులోనే జీవితం వుంది. డబ్బులోనే ప్రపంచం అంతా వుంది. అది నాదగ్గర లేదు. నీదగ్గర వుంది. అందుకే అంత చులకనగా మాట్లాడగలిగావు. మరోసారి ఎప్పుడూ నిన్ను కలిసే ప్రయత్నం చేయను. గుడ్‌బై!" అని చకచకా అక్కడినుండి వెళ్లిపోయాడు

చైతన్య.

వెళుతున్న మిత్రుడి వంక జాలిగా చూస్తూ 'నువ్వు ఎదగాలిరా నేస్త చాలా చాలా ఎదగాలి' అనుకున్నాడు సాగ .

★ ★ ★

పెద్ద పెద్ద అంగలతో విసురు చెక్కగే టును బలంగా తోస్తూ దురుసుగ ఇంట్లోకి అడుగుపెట్టాడు చైతన్య.

ధనుర్మాసపు రోజులేమో రోజుకో సంక్రాంతి ముగ్గు గుమ్మం ముం దర్శన మిస్తుంటే చిరాకుగా అనిపించింది.

"ఏమిటో పిచ్చిగీతలు ఇంటిమ ందు?"

"అంటే, అవి పిచ్చిగీతలా? తె గు ఆడ పడచుల హస్తకళా నైపుణ్యాలుగ " అని సమాధానం చెబుతుంది అత భార్య వందన.

"ఏమండోయ్ దూర్వాస వారూ ఇటు... ఇటు" భార్య కంఠం వినిపి తలప క్కకు తిప్పి చూశాడు చైతన్య.

భార్య అలా పిలిచినప్పుడ ఒళ్లు మండిపోతుంది చైతన్యకు.

"నిన్ను అలా పిలవొద్దని న్నిసార్లు చెప్పాను?"

"చక్కగా నవ్వుతూ ఎప్పుడూ ందంగా కనిపించాలని మీకు 'నేను' న్నిసార్లు చెప్పను. ఎప్పుడూ మిట్టమ ్యాహ్నపు సూర్యుడిలా ధుమధుమలాడుతు ముఖం చిట్లించుకుని కోపంగా కనిపించేవా ని అలా గాక ఎలా పిలుస్తారు. దూర్వా లవారు పోతూ పోతూ తన అంశను మీ వదిలేసి పోతే మాత్రం... ప్రతిక్షణం ఇల కనిపిం చాలా?" అంది ఆమె వచ్చే నవ్వున బలవం తాన ఆపుకొంటూ.


వందన ఎదురుగా వున్న కుర్చీ ో కాళ్ళు జాపుకొని రిలాక్సింగ్‌గా కూర్చున్నాడ చైతన్య.

ఎట్టెదుట ఎర్రటి, తెల్లటి గోరి పువ్వులు, ఇంకా డిసెంబర్స్ పూలు, కుడిపక్కకు సీ మ్మ జడబంతిపూల మొక్కలు, మరోపక్కన ఓ మూల విరగబూసిన ముద్ద మందారాలు... జానా బెత్తెడు వాకి ో ఓ మినీ గార్డెన్‌ను తయారుచేసింది వందన.

సాయంత్రం కాగానే ఆ చెట్లమ ్య ఓ వైర్ చెయిర్‌లో కూర్చుని పుస్తకం చదువుకుంటూ ంటుంది.

"గోరింట పూలు, బంతిపు ు, మందారాలు, కాగింతం పూలు, అన్నీ చీప్‌వే. నీ ేమిటి ఇంత చీప్‌గా వుంటుంది" అన్నాడు చైతన్య చు ్గా కలయజూస్తూ.

"టేస్ట్‌లో చీప్, కాస్ట్లీ అని వు వు. టేస్ట్ ఈజ్ టేస్ట్. నా అభిరుచి నాది. అది నాకు ఆన ాన్ని కలిగిస్తుంది. ఆ గోరింటపూలు చూడండి, అ మైన రంగులతో కళ్ళకి ఎలా పండుగ చేస్తున్నాయె ఆ సీతమ్మ జడ



బంతి పువ్వులంటే నాకు చిన్నప్పటినుండీ చాలా ఇష్టం. ముఖ మల్ బట్టలా మెత్తగా, అందంగా పట్టెడేసి సైజులో ఎలా మెరిసిపోతున్నాయో చూడండి. ఇక ముద్దమందా రాల సంగతి చెప్పనే అవసరం లేదు. పూలన్నింటిలోకి రాణీ పువ్వులా అనిపిస్తుంది అది. ఇక బోగన్‌విల్లాలు, పాప వాటిని అందరూ 'కాగితం పూలని' చిన్నచూపు చూస్తారుగానీ నిజానికి ఎంత ముచ్చటగా వుంటా యం ే అవి. మనకు ఏమాత్రం ఖర్చునూ, శ్రమనూ కలి గించకుండా వాటిమానాన అవి పెరుగుతూ ఉచితంగా మన మనసుకు ఆహ్లాదాన్నీ, ఆనందాన్నీ కలిగిస్తాయి అవి. అందుకే అవంటే నాకు ప్రాణం"

"బాగుంది నీ అభిరుచి. ఆ దేవుడు నీకు పెద్ద పెద్ద కళ్ళయితే ఇచ్చాడుగానీ, గొప్ప గొప్ప వస్తువులు ఆ కళ్ళల్లో పడే అదృష్టాన్ని మాత్రం ఇవ్వలేదు"

"కళ్ళు పెద్దవా, చిన్నవా అన్నది కాదు ఇక్కడ ముఖ్యం. మనం చూసే దృష్టి ఎలాంటిది అన్న విషయం. మనచుట్టూ వున్న మనుషులు, వస్తువులు మనం ఏ దృష్టితో చూస్తే ఆ దృష్టితో మనకు దర్శనమి స్తారు. కళాత్మక దృష్టితో చూస్తే- అల్పమైనవి, అనాదరమై నవి అనుకున్నవి కూడా అందంగా కనిపిస్తాయి. అనాసక్త తతో, దృష్టిదోషంతో చూస్తే- గొప్పవి, విలువైనవి అనుకు న్నవి కూడా వికృతంగా కనిపిస్తాయి. అంతా మనం చూసేదాన్నిబట్టి వుంటుంది, జీవితమైనా అంతే!"

"మొదలుపెట్టావా? అక్కడొక లెక్చర్ అయింది. ఇప్పుడు ఇక్కడ ఇంకొకటి మొదలైంది" తలపట్టు కుంటూ అన్నాడు చైతన్య.

"అక్కడంటే ఎక్కడ? ఎవరిచ్చారు లెక్చర్ మీకు?"

డా. కొఠారి వాణీచలపతిరావు

"ఇంకెవరు? ఆ సాగర్‌గాడు"

"ఓ! సాగర్‌గారా? బాగున్నారా ఆయన"

"బాగుండక ఏమయింది వాడికి. చేతినిండా డబ్బు, వంటినిండా పొగరు వున్నాయి"

"మీ ఫ్రెండ్ డబ్బులున్నవాడని ఈర్ష్య పడుతున్నారా మీరు?" ఆ మాటలకు ఉలిక్కిపడ్డాడు చైతన్య. నిర్మొహమాటంగా, ముక్కుసూటిగా మాట్లాడ్డం ఆమెకు అలవాటే. అయినా అది ఒళ్ళు మండిస్తుంది ఒక్కోసారి అతన్ని.

"ఏయ్! ఏమిటా మాటలు"

"పోనీ మీకు లేవని... సెల్ఫ్ పిటీ ఫీలవుతున్నారా?"

"ఆ నోటికి అడ్డూ, అదుపూ వుండదా అసలు?"

"పోనీ మీరే చెప్పండి. ఈ ఉక్రోషానికి కారణం ఏమిటి?"

"ఓ వెయ్యిరూపాయలు బదులిమ్మని అడిగితే, ఇవ్వనని నిష్కర్షగా చెప్పాడు"

"ఆయన నిజంగా మహానుభావులు. అలాంటివాళ్ళకు చేతులు జోడించి నమస్కారం చెయ్యాలి"

ఆ మాటలకు ఆశ్చర్యంగా భార్యవంక చూసాడు చైతన్య. అగ్నిలో ఆజ్యం పోస్తున్నట్లుగా వున్నాయి ఆమె మాటలు.

"ఆ సాగర్‌గాడు నీ కంటికి మహానుభావుడిగా ఎందుకు కనిపించాడో కాస్త వివరిస్తావా?" అన్నాడు వ్యంగ్యంగా.

"మహానుభావుల మాటలకీ, చర్యలకీ అర్థాలు వేరుగా వుంటాయనీ, వాటి అంతరార్థం సామాన్యులకు అంత సులభంగా బోధపడదనీ, సూక్ష్మదృష్టితో తరిచి చూసేవారికి మాత్రమే సాధ్యమనీ పుస్తకాల్లో చదువుకున్నాను. ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాను"

"తమరి సూక్ష్మదృష్టి ఏమిటి?"

"మీకు ఓ వెయ్యిరూపాయలు ఇవ్వటం సాగర్‌గారికి ఓ పెద్ద లెక్కలోని విషయం కాదు. మరో విషయం ఏమిటంటే మీ సంగతేమో నాకు తెలీదు కానీ, సాగర్‌గారికి మాత్రం నాకు తెలిసినంతవరకు మీరు బెస్ట్‌ఫ్రెండ్. అయినా ఇవ్వనన్నారంటే... దాని భావం..."

"భావం లేదు... మట్టిగడ్డా లేదు. వాడిచ్చే ముష్టి వెయ్యిరూపాయలు తీసుకుంటే, భవిష్యత్తులో నేను అప్పుల అప్పారావుగా మారిపోతానట. నేను ఇలా ఒకరి ముందు చేయిచాచి అడగటం వాడికి నచ్చదట"

"చూశారా.. చూశారా.. ఎంత కరెక్టుగా చెప్పాడో. మీరు ఏమీ అనుకోనంటే సాగర్‌గారు అన్నమాటలకు సమేరుపు లాంటి మాటను నేనొకటి అంటాను, మీరు కోపం తెచ్చుకోకూడదు మరి"

"ఏంటది?"

"అదిగో, కోపంగా చూస్తున్నారు.. గుడ్లురుముతూ"

"చెబుతావా, చెప్పవా?"

"చెబుతాను. ఈ ప్రపంచంలో చాలామందికి జీవితాన్ని అందంగా మలచుకోవటం చేతకాదు. అందులో మీరు ఒకరు"

"అందంగా జీవించటం అంటే దరిద్రంగా బతకటమా?"

"దరిద్రం-ధనం' అన్న పదాలకి నిర్వచనం చెప్పటం కష్టమండీ. ఈ ప్రపంచంలో ఎవరు ధనవంతుడు? ఎవరు దరిద్రుడు? అన్న ప్రశ్నలకు సమాధానాలు లేవు"

"ఇదే పిచ్చి వాగుడు అంటే"


"ఈ పిచ్చి వాగుడుకు ఓ చిన్న ఉదాహరణ చెప్పనా? నేను పిల్లల్ని ఇంటికి తీసుకురావటానికని వాళ్ళ స్కూలుకు వెళుతూ వుంటాను కదా. అక్కడ రోజూ ఓ అందమైన దృశ్యాన్ని చూస్తాను. ఎవరి పిల్లల్నో ఇంటికి చేర్చడానికి ఓ రిక్షా అతను రోజూ ఆ స్కూలుకు వస్తాడు. ఇంకా స్కూలు వదిలిపెట్టడానికి టైమ్ వుంటే, ఆ టైమ్‌లో ఎర్రటి ఎండలో చింతచెట్టు నీడన రిక్షా ఆపుకొని, సీటులో మహారాజులా కాళ్ళు పైకి జాపుకొని పడుకుని, ఎంతో ఆనందంగా చుట్టకాలుస్తూ పల్లెపదాలు పాడుకుంటూ వుంటాడు. అప్పుడనిపిస్తుంది నాకు 'ఎంత అందమైన జీవితం వాడిది' అని.

మరో ఉదాహరణ చెప్పనా? అదిగో ఆ ఎదురింటి వైపు చూడండి. మూడంతస్థుల భవంతిలో మూడు కార్ల సవారీతో ముచ్చటైన జీవితం అనిపించే ఆ ఇంటి యజమాని నడివయసులోనే కాన్సర్ వ్యాధికి గురై, నరకయాతన అనుభవిస్తున్నాడు. అతని రూమ్‌లో నుంచి అర్ధరాత్రి వేళ వినిపించే ఘోష నా మనసుని కలిచివేస్తుంది నిత్యం. 'ఎంత దయనీయమైన జీవితం ఇతనిది?' అని జాలిగా అనుకుంటాను. ఇప్పుడు చెప్పండి ఈ ఇద్దరిలో ఎవరు దరిద్రుడు? ఎవరు ధనికుడు? ధనం అంటే డబ్బును మాత్రమే కలిగి వుండటమా? ఆరోగ్యం, సంతృప్తి, మనశ్శాంతి, ఇవన్నీ ధనం కావా?" అంది వందన భర్తవంక చూస్తూ.

సమాధానం చెప్పలేనట్లు మౌనంగా వుండిపోయాడు చైతన్య. మనసు ఆలోచనలో పడింది.

తెచ్చిపెట్టుకున్న గాంభీర్యంతో మాట మారుస్తున్నట్లు కనిపించకూడదన్న వుద్దేశంతో చాలా క్యాజువల్‌గా అడిగినట్లు అడిగాడు-

"బబ్లూ కాలినొప్పి ఎలా వుంది?" అని.




తనూ ఏమీ కనిపెట్టనట్లే నటిస్తూ సమాధానం చెప్పింది వందన.

"కొంచెం నయమే. కానీ ఇంకా నొప్పి వుంది"

"పాపం! చలాకీగా అడుకునే పిల్లాడు కూడా, సైకిల్ నేర్చుకునే దశలో రోడ్డుమీదకి పోవద్దని ప్రతిరోజూ పదే పదే చెప్పాను. అయినా వినకుండా వెళ్ళాడు. అందుకే అనుభవిస్తున్నాడు. ఇలాంటి అనుభవం ఒకటయితే గానీ, పెద్దవాళ్ళు చెప్పిన మాట వినాలన్న ఇంగితం వాడికి కలగదు" అంది వందన.

"నువ్వు కన్నతల్లివేనా అసలు? దెబ్బతగిలిన పిల్లవాడి గురించి అలాగేనా మాట్లాడేది. నీకు బాధగా లేదూ?"

"బాధ కాదు, కొద్ది దెబ్బలతో పోయినందుకు మనం ఆనందించాలి. మీ దగ్గర ఓ విషయం దాచాడు వాడు. వీడు కిందపడ్డ సమయంలో వెనుకనుండి ఓ మారుతీ కారు వచ్చి సడన్‌బ్రేక్‌తో ఆగిపోయిందట. కారు దిగి అతను మన బబ్లూని ఆ చెంపా, ఈ చెంపా వాయించాడట. అతను సడన్‌బ్రేక్ వెయ్యకుంటే మన అసలు బాధ అప్పుడు మొదలై వుండేది" ఆ మాటలకి కోపంగా కూర్చున్న చోటనుండి లేచాడు చైతన్య.

"రాస్కెల్.. ఎవడు వాడు నా బబ్లూని కొడతాడా? కారు నెంబర్ నోట్‌చేసుకున్నాడా వాడు?"

"ఆవేశపడకండి. కూర్చోండి. కొట్టక ఏం చేస్తాడు. ఆ సమయంలో నేనక్కడ వుండివుంటే మరో రెండు తగిలించమని సలహా యిచ్చివుండేదాన్ని"

అర్థం కానట్లు చూసాడు చైతన్య. "ఆ సమయంలో ఆ కారు నడిపే అతను వీడిమూలంగా ఎంత టెన్షన్ అనుభవించి వుంటాడు? వీడికేదయినా జరిగివుంటే వీడి తప్పునకు అతనికి పడే శిక్షమాట అలా వుంచి బతికున్నన్ని నాళ్ళు ఎంత మనస్తాపాన్ని, ఎంత పశ్చాత్తాపాన్ని అనుభవించి వుండేవాడు"

ఏదో కొత్తలోకంలో వున్నట్లు అనిపించింది చైతన్యకి.

'ఇలా కూడా ఆలోచిస్తారని' మొదటిసారి తెలియటంతో జీవితపు మరోకోణం కళ్ళముందు నిలిచింది. ఇంత వరకు అతనికి తెలిసింది ఒక కోణమే. 'తను, తనవారు' అని.

ఆ సమయంలో చైతన్యకి సాగర్ గుర్తుకొచ్చాడు.

'ఏ లారీ కిందో పడనందుకు సంతోషించు' అన్న అతని మాటలు గుర్తుకొచ్చాయి.

'సాగర్-వందన' ఇద్దరూ ఇద్దరే.

వాళ్ళముందు తనో పసిపాపలా, ప్రైమరీ స్కూలు విద్యార్థిలా తనకు తాను కనిపించసాగాడు చైతన్య.

* * *

ఆరోజు పండుగ రోజు.

ముగ్గులు పెట్టి, గుమ్మాలకి తోరణాలు కట్టి, పొంగలి చేసింది వందన.

అప్పు చేయకుండా తను తెచ్చిన రాజ్ కమల్ 'కాటన్‌చీరని అందంగా కట్టుకుని పదే పదే అద్దంలో చూసుకుని మురిసిపో

యింది.

అలాంటి సమయంలో వెళ్లి నకగా నిల్చుని "వందనా! ఆ చీర రేటు ఎంతో తెల్సా కు. నూట నలభై రూపాయలు" అన్నాడు కాస్త చిన్న యిన ముఖంతో చైతన్య.

"దీని రేటు ఎంత అన్నది కాదు శ్న? మీరు ఎంత ప్రేమగా దీన్ని నాకోసం తెచ్చారన్నది ము ఖ్యం. భార్య భర్తలో వెతుక్కునేది జేబులో డబ్బుల్ని కాదండీ గుండెల్లో ప్రేమని. అయినా మీకు డబ్బుపిచ్చి ఏమిటి బూ. మనుషుల్ని మనుషులుగా, వస్తువులను వస్తువుల గా కాక ప్రతిదాన్నీ డబ్బుతో విలువ కడతారెందుకు?" అం వందన.

ఈసారి తనకూ కొంత అర్థమం నట్లు చిరునవ్వు నవ్వాడు చైతన్య. "వందనా! నేను అ గా సాగర్ ఇంటికి వెళ్లివస్తాను తలుపేసుకో" అని బయ కి నడిచాడు.

* * *

అందమైన భవంతి.దానిముందు పెద్ద ఆవరణ. పోర్టికోలో ఖరీదైన కారు.పచ్చ కార్పెట్ పరిచినట్లు లాన్. అందులో ఒక పక్క పెద్ద గులాబీ తోట

చైతన్య ఆ ఇంటికి ఇంతకుము ను ఒకటి, రెండు సార్లు తప్ప ఎక్కువ రాలేదు.అనుకో ండా ఓ ప్రయా ణంలో ఇద్దరికీ కలిగిన పరిచయ .. రాను రాను స్నేహంగా మారింది.

సాగర్ ఉదయం వేళ రోజూ వాకింగ్‌కి వస్తాడని తెలిసి, వాకింగ్ ఒంటికి మంచిది అని ని తనూ సాగర్‌తో కలిసి రోజూ ఓ గంట నడుస్తాడు చైత . ఆ సమయంలో వాళ్ళిద్దరి మధ్యా జరిగే సంభాషణ వా ని ఆత్మీయులని చేసింది.సాగర్ నిరాడంబరత, మం తనం అంటే చైత న్యకు ఒకరకమైన అభిమానం.

చైతన్య పసిమనస్తత్వం, అమాయ కత్వం అంటే సాగ ర్‌కు అదోవిధమైన వాత్సల్యం.అంద కే వాళ్ళ స్నేహం ఈమధ్యనే ఐదవ పుట్టినరోజు చేసుకు ది.

కాలింగ్‌బెల్ నొక్కాడు చైతన్య. రో పనిపిల్లవాడు వచ్చి తలుపు తీసాడు.

"సాగర్ వున్నాడా?"

"పైన వున్నారు. రండి" అన్నాడు మర్యాదగా.

మెట్లు ఎక్కుతుంటే లోపలి గదిల నుండి "ఎవరు?" అంటూ ఒక లావుపాటి స్త్రీ వచ్చి తొ గిచూసింది. ఆమె సాగర్ భార్య అని గుర్తించి 'నమస్కా రం' చేసాడు చైతన్య.ప్రతి నమస్కారం లా నిర్లక్ష్యంగా, నిరాసక్తంగా చేసి లోపలికి ళ్ళి పోయింది ఆమె.

పొడుగ్గా మెళ్ళో వేలాడుతున్న ంద్ర హారం, గాలికి కూడా సందివ్వక డా రెండు చేతులకు ధరించిన దా పు రెండు డజన్ల బంగారు గాజులు చై న్య కళ్ళలో పడి తళుక్కున మెరిసాయి.

ఇంతకు ముందయితే ఏమన పునే వాడో ఏమో గానీ అప్పుడు మాత్రం మె ఓపికకు మెచ్చుకోవాలి' అనుకున డు.

అలా సుకున్నాడో లేదో వెంటనే మంచులో తడిసిన మెట్టతా ర పువ్వులా వుండే వందన గుర్తుకు వచ్చింది చైతన్యక.

హా లోకి అడుగు పెట్టగానే కేన్వాస్ మీద కుంచెతో చక చక ఏదో చిత్రాన్ని గీస్తున్న సాగర్ కనిపించాడు.వెన కగా వెళ్ళి నిశ్శబ్దంగా నిలబడ్డాడు చిత్రాన్ని చూస్తూ.

'సం క్రాంతి సంబరాలు' ఆ చిత్రం.ముచ్చటైన రంగుల్లో చాలా అందంగా వుంది అది."సంక్రాంతి శుభా కాంక్షలు" అన్నాడు చైతన్య బిగ్గరగా.

ఉలిక్కిపడి వెనక్కు తిరిగిన సాగర్ "ఓ! చైతన్యా. వాట్ ఎ ప్లెజంట్ సర్‌ప్రైజ్" అని ఆత్మీయంగా కౌగిలించు కున్నాడు.

"ఏ టి పండుగ స్పెషల్స్"

"ఏ ముంది ఇదిగో ఈ చిత్రం. ఆ... స్వీట్ కూడా వుంది" అని పక్కనే టేబుల్ మీద బాక్స్‌లో వున్న స్వీట్ తీసి స్న సంగా తినిపించాడు సాగర్.

డబ్బామీద 'పుల్లారెడ్డి స్వీట్స్' అని రాసి వుండటం గమనిం చాడు చైతన్య.స్వీట్ తింటున్న అతనికి ఎందుకో ఉదయ వందన పెట్టిన చక్కెర పొంగలి గుర్తుకువచ్చి జాలిగా మిత్రుని వంక చూసాడు.

"ఇదిగో చైతన్యా. నువ్వు మా అమ్మాయిని చూడ లేదు కదూ" అంటూ అక్కడే కొంతదూరంలో కూర్చున్న ఓ ఐదేళ్ళ అమ్మాయిని చూపించాడు సాగర్.

"మా అమ్మాయి. పేరు మానస. మా ఇంటి మహ లక్ష్మి. నా కు ప్రాణానికి ప్రాణం..." అంటూ ఎంతో గారా బంగా ఆ అమ్మాయిని దగ్గరికి తీసుకుని పరిచయం చేశాడు సాగర్.

చైతన్య ఆశ్చర్యపోయాడు.సాగర్ హృదయపు లోతుల ఎన్ని నిలువులో కొలిచే ప్రయత్నం చేసి విఫలు డయ్యాడు.సాగర్ వ్యక్తిత్వపు ఔన్నత్యం ఎంత ఎత్తో మన సులోనే తలెత్తి చూడబోయి కనిపించక మానేసాడు.

'మానస మానసిక వికలాంగురాలు'మనసుతో అను భూతి పొందలేకపోయినా, మెదడుతో ఆలోచించలేకపో యినా ఆ అమ్మాయికి 'మానస' అని అందమైన పేరు పెట్టుకుని తన వాత్సల్యాన్ని అలా చాటుకున్నాడు... ఆ తండ్రి.

సాగర్ సంసారాన్ని చూస్తుంటే వందన అన్న మాటలు గుర్తుకువచ్చాయి చైతన్యకు.ధనమంటే నిర్వ చనం ఏమిటి?ఈ ప్రపంచంలో ఎవరు ధనికుడు? ఎవరు దరిద్రుడు? అన్న ప్రశ్నలు తిరిగి అతని కళ్ళముందు నిలి చాయి.

'ఈ ప్రపంచంలో అందంగా జీవించటం చాలామం దికి చేతకాదు' అని వందన అంది ఆరోజు. 'నిజమే, అందంగా జీవించటం అంటే ఏమిటో సాగర్ లాంటివా ళ్ళను చూసి నేర్చుకోవాలి' అని మనస్ఫూర్తిగా అనుకు న్నాడు చైతన్య.మాటా పలుకూ లేకుండా మౌనంగా కూర్చుని వున్న మిత్రుని దగ్గరికి వెళ్లి.. చిరునవ్వుతో భుజం మీద చెయ్యేస్తూ-

"ఇంతకూ నామీద కోపం పోయిందా, లేదా?" అన్నాడు సాగర్ నవ్వుతూ.

చైతన్య ఆ మాటలకు సిగ్గుపడుతూ "సారీరా" అన్నాడు.

"సారీ ఎందుకు?"

"నిన్ను అర్థం చేసుకోలేకపోయినందుకు"

"నువ్వు నన్ను అర్థం చేసుకోకపోయినా బాధపడను గానీ జీవితాన్ని అర్థం చేసుకోలేకపోతే మాత్రం చాలా బాధ పడతాను"

"ఆ దృక్కోణం ఇప్పుడు నాకు కొంత అర్థమయింది"

"ఈ ప్రపంచంలో సమస్యలు లేనిది ఎవరికని? వెలితి జీవితాలు ఎన్ని లేవని? నిజానికి మనిషికి తమం తట తాముగా వచ్చే కష్టాల కన్నా తనకు తానుగా తెచ్చిపె ట్టుకున్న కష్టాలే ఎక్కువ. కష్టాలమీద నుండే సుఖాన్ని. సమస్యల నుండే పరిష్కార మార్గాలను, వెలితి నుండే సంతృప్తిని వెతుక్కోగలిగినవాడు జీవితాన్ని కళాత్మకంగా మలుచుకోగలుగుతాడు. జీవితంలో నెగిటివ్ యాటి ట్యూడ్ మనిషిని అశాంతిపాలు చేస్తూ క్షణ క్షణం మన సును కృంగదీస్తుంది. పాజిటివ్ థింకింగ్ ఎప్పటికప్పుడు మనిషికి మానసిక బలాన్ని చేకూరుస్తూ జీవితాన్ని రసభ రితం చేస్తుంది. జీవితం దేవుడు మనకిచ్చిన ఒక వరం చైతన్యా. దాన్ని శాపంగా మార్చుకునే హక్కు మనకు లేదు" అన్నాడు సాగర్ ఆప్యాయంగా మిత్రుని భుజం మీద చెయ్యి వేస్తూ.

ఆ స్పర్శకు కరిగిపోయాడు చైతన్య."చైతన్యా! ఏదో లెక్చర్ ఇస్తున్నానని విసుక్కోకు. ఈ మాటలు నా హృద యపు లోతుల్లోనుంచి వచ్చినవి. నిన్ను ఉన్నతంగా చూడాలని కోరుకుంటూ చెప్పి నవి"

"నాకు తెలుసు సాగర్. ఈ చైతన్య ఇది వరకటిలా కరుడుకట్టిన చైతన్య కాదు, ఇప్పుడు నీ మాటల వేడికి కరిగి నీరై జలపా తమై ప్రవహించాలని ఉవ్విళ్ళూరుతున్న చైతన్య. నీలాంటి స్నేహితుడ్ని కలిగి వున్నం దుకు నేను గర్వపడుతున్నాను. థాంక్స్ ఎలాట్" అని విశాల విశ్వంలోకి అడుగుపె ట్టిన చైతన్యకు ప్రపంచమంతా కళాత్మకంగా కనిపించింది.

*

